క్లుప్తంగా

కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం సభ్యులు

మునగాల : కోదాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మునగాల వాసి నారగాని రాంబాబు(39) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. గురువారం దశదినకర్మ సందర్భంగా సూర్యాపేట జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాంబాబు భార్య విజితకు రూ.రెండు లక్షల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరిగౌడ్, అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్‌గౌడ్, ఎలుగూరి కిరణ్‌గౌడ్, మండవ ఉపేందర్ గౌడ్, తుమ్మల శ్రీనివాస్‌గౌడ్, మొక్క రమేష్‌గౌడ్, లింగాల రవిగౌడ్, సురభి శ్రీధర్‌గౌడ్, అమరగాని రాధాకృష్ణగౌడ్, గండు వీరస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్ లక్ష్మమ్మకు డాక్టరేట్



చిలుకూరు : మండల పరిధిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న లక్ష్మమ్మకు తిరుపతిలోని శ్రీపద్మావతి విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా లభించింది. ఏ స్టడీ ఆన్ పేరెంటింగ్ స్టైల్స్, స్టడీ హ్యాబిట్స్ అండ్ అకడమిక్ అచీవ్‌మెంట్ ఆఫ్ సీనియర్ సెకండరీ సైన్స్ స్టూడెంట్స్ అనే అంశంపై ఆమె పరిశోధన చేసినందుకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసినట్లు ఆమె తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన లక్ష్మమ్మను పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ఈ సందర్భంగా అభినందించారు.

ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



పెద్ది శేషగిరిరావు అధ్యక్షుడు

కోదాడరూరల్ : ది కోదాడ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని కోదాడలోని ఆ సంఘం కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్ది శేషగిరిరావు, ఉపాధ్యక్షులుగా అబ్దుల్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చకిలం వెంకటేశ్వరరావులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఐదు సంవత్సరాలు కొనసాగుతుందని వారు తెలిపారు. అనంతరం మేడే సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

జిల్లా టాపర్‌కు సన్మానం



మౌనికను సన్మానిస్తున్న హెచ్‌ఎం జయప్రద, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : పదవ తరగతి ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన హుజూర్‌నగర్‌లో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆయిల మౌనికను గురువారం హెచ్‌ఎం జయప్రద సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి బూత్ కమిటీలు కృషి చేయాలి

మునగాల : బూత్ కమిటీలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, మండల ఇన్‌చార్జ్ కొండా హరీష్ కోరారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

చిలుకూరు : చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, అంగన్‌వాడీ కేంద్రాల్లో సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. గురువారం చిలుకూరు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రీషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు న్యూట్రీషన్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుభాష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, అంగన్‌వాడీ టీచర్లు సిరికొండ కవిత, జయలక్ష్మి, సరస్వతి, ఏఎన్‌ఎమ్‌లు, ఆశా వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మేడే వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జెండాలను ఆవిష్కరించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. కార్మిక అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ హక్కుల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. - సాక్షి నెట్‌వర్క్



కోదాడలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు



హుజూర్‌నగర్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



హుజూర్‌నగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కార్పెంటర్స్ యూనియన్ నాయకులు



నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు



చిలుకూరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



మునగాలలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..



మఠంపల్లిలో ఎర్రజెండా ఎగురవేస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు, కార్మికులు



హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్‌లో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో..



నడిగూడెంలో జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



కోదాడ : బస్టాండ్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో..



గరిడేపల్లి : కీతవారిగూడెంలో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



కోదాడ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు



హుజూర్‌నగర్ : జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



నేరేడుచర్లలో వేడుకల్లో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు



మఠంపల్లిలో : వేడుకల్లో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మికులు



మేళ్లచెరువులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో యూనియన్ కార్మికులు



అనంతగిరి : శాంతినగర్‌లో జెండా ఎగురవేస్తున్న సీపీఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి



మోతెలో ఎర్ర జెండా ఎగురవేస్తున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కేవీ కల్లూరు న్యూ ఫీడర్ పనులు జరుగుతున్నందున శుక్రవారం ముకుందాపురం ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి ఉదయం 9:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఇన్‌చార్జ్ ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని గాలికుంటు వ్యాధి నివారణ పర్యవేక్షణ రాష్ట్ర అధికారి డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వేపలసింగారంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. అనంతరం పాడిగేదెలకు ఆయన టీకాలు వేశారు. కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వీరారెడ్డి, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు చట్టాలపై అవగాహన ఉండాలి



కోదాడరూరల్ : న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సురేష్

కోదాడరూరల్ : కార్మికుల కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. మేడే సందర్భంగా కోదాడలో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, రామకృష్ణ, వెంకటేశ్వరరావు ఉన్నారు.

రిక్షా కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

నేరేడుచర్ల : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది రిక్షా కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, కొణతం సీతారాంరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, సురేష్, పూర్ణచంద్రారెడ్డి, నీలా శ్రీను, శ్రీనివాస్‌రావు, రాచకొండ శ్రీనివాస్‌రావు, విశ్వనాథం, నాగేశ్వర్‌రావు, నాగార్జున, బుద్ధారెడ్డి తదితరులు ఉన్నారు.

న్యాయవాదుల చట్టాన్ని సవరించాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : న్యాయవాదుల చట్టాన్ని సవరించాలని అల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) నాయకులు కోరారు. గురువారం హుజూర్‌నగర్‌లోని బార్ అసోసియేషన్ హాల్‌లో పలు డిమాండ్లకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్పస్ ఫండ్‌ను రూ.500 కోట్లకు, డెత్ బెనిఫిట్ రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వి.రంగారావు, జిల్లా కమిటీ సభ్యుడు వట్టికూటి అంజయ్య, న్యాయవాదులు చనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, కొట్టు సురేష్, కుక్కడపు బాలకృష్ణ, కొణతం శ్రీనివాసరెడ్డి, కుక్కడపు సైదులు, జుట్టుకొండ సత్యనారాయణ, శ్రీరామ్ జయరామయ్య, పసుపులేటి వీరు, సుంకరి ప్రదీప్తి, ప్రశాంత్, రమణారెడ్డి, నాగార్జున, నాగేందర్, సైద హుస్సేన్, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఫొటో అప్‌లోడ్‌కు సర్వర్ సమస్య

- మధ్యాహ్నం 3 గంటల వరకు పని ప్రదేశంలో ఉపాధి కూలీల అవస్థలు



మధ్యాహ్నం 2 గంటలకు చెట్ల కింద కూర్చున్న ఉపాధి హామీ కూలీలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని శ్రీనివాసపురంలో గురువారం ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశంలో ఎండలో తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం 8 గంటలకు పనులకు వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలకు పనులు పూర్తయిన తరువాత ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలు పనులు చేస్తున్న ఫొటో యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. కానీ మధ్యాహ్నం 3 గంటల వరకు సర్వర్ సమస్యతో యాప్ ఓపెన్ కాకపోవడంతో పని ప్రదేశంలోనే ఉన్నారు. ఎర్రటి ఎండలో తాగేందుకు నీరు లేకపోవడంతో పాటు ఆకలితో కూలీలు అలమటించారు. పొలాల్లోనే చెట్ల కింద కూర్చుని నానా ఇబ్బందులు పడ్డామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్య మరోసారి తలెత్తకుండా చూడాలని అధికారులను వారు కోరారు.

తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారికి చేయూత



కార్తీకకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేస్తున్న గ్రామ ఉద్యోగుల సంఘం సభ్యులు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మండవ శాంతిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శాంతిబాబు భార్య కూడా ఎనిమిది నెలల క్రితం మృతి చెందింది. దీంతో వీరి ఏకైక కుమార్తె కార్తీక అనాథగా మారడంతో కలకోవ గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల ఆర్థిక సాయాన్ని సేకరించి గురువారం కార్తీక పేరు మీద బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను గ్రామ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు అనంతు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బుర్రి ప్రవీణ్, కోశాధికారి చిర్రా రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ హెచ్‌ఎం బొగ్గారపు రామమూర్తి, గౌరవ అధ్యక్షుడు బుర్రి శ్రీనివాసరావు.. చిన్నారికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ఉద్యోగుల సమాఖ్య సభ్యులు మండవ విజయ, మంగమ్మ, మణెమ్మ, అమరగాని సరిత, సుంకరి సురేష్, అనంతు శివతేజ, ముదిగొండ శ్రీనివాసరావు, సురభి శేఖర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

నడిగూడెం : కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండారు కవితారెడ్డి అన్నారు. తెల్లబెల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్ తండ్రి నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం ఆమె కళ్యాణ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

చిలుకూరు : కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్మికుల పరిరక్షణ కోసం ఉన్న చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి సాహెబ్ అలీ, నాయకులు చేపూరి కొండలు, రెమిడాల రాజు, కాంపాటి వెంకటయ్య, రామిశెట్టి కోటయ్య, ఉద్దండు నారాయణ, రెమిడాల జయసుధ, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

పశ్య కన్నమ్మకు ఘన నివాళి



పశ్య కన్నమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు, ఎమ్మెల్సీ సత్యం

హుజూర్‌నగర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి పశ్య కన్నమ్మ పోరాట పటిమ భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన పశ్య కన్నమ్మ అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ఎర్రజెండాకు ప్రాధాన్యం ఉందంటే కన్నమ్మ లాంటి వారి నాయకత్వం వల్లనేనని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ రజిని, చంద్రా రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఉపాధ్యక్షురాలు చంద్ర సంధ్య, సెర్ప్ రాష్ట్ర సలహాదారు పరుచూరి జమున, ఏపీ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన, జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, నాయకులు దొంతి రెడ్డి శంబిరెడ్డి, తిరుపతమ్మ, అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవభక్తుని సంధ్య, కొప్పోజు సూర్యనారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ : క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న రిటైర్డు పీడీ వేనేపల్లి శ్రీనివాసరావు

కోదాడ : క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డు పీడీ వేనేపల్లి శ్రీనివాసరావు కోరారు. కోదాడ కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కబడ్డీ శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు నామ నరసింహారావు, వ్యాయామ ఉపాధ్యాయులు కొండలు, మాతంగి సైదులు, క్రీడాకారులు నవీన్, వినయ్, గోపి, శ్రీకాంత్, రమేష్, సీతారాం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

వేసవి క్రీడల శిక్షణ శిబిరం ప్రారంభం



కోదాడరూరల్ : వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న వరప్రసాద్‌రెడ్డి, ఎంఈఓ

కోదాడరూరల్ : వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ మండలంలోని గుడిబండలో గల ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ సలీం షరీఫ్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌ఎం విమల కుమారి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, నరోత్తమరెడ్డి, పీడీ పార్వతి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మయ్య, భిక్షం ఉన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : గ్రామీణ క్రీడాకారులు ఉచిత క్రీడల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ కోరారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా క్రీడల యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కబడ్డీ శిక్షణను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ గండమళ్ల అజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్, వేపూరి సుధీర్, పెటా డివిజన్ అధ్యక్షుడు పాతకొట్ల ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పశువులను రోడ్లపైకి వదలొద్దు

హుజూర్‌నగర్ : పశువులను రోడ్లపైకి వదలొద్దని ఎస్‌ఐ ముత్తయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో, గ్రామాల్లో పశువులను, ముఖ్యంగా గేదెలను యజమానులు రోడ్లమీదకు వదలడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పశువుల కారణంగా ద్విచక్ర వాహనదారులు, ఇతర ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు ఇటీవల కాలంలో పెరిగాయని ఎస్‌ఐ పేర్కొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు మైలారిశెట్టి చిన ఎలమందయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మైలారిశెట్టి రాంబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సారెడ్డి నర్సిరెడ్డి, ముసి శ్రీనివాస్, బొడ్డుపల్లి భిక్షం, సైదిరెడ్డి, వీరబాబు, లక్ష్మారెడ్డి, శంకర్‌రెడ్డి, గట్టు కృష్ణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

కోదాడరూరల్ : మేడే సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రాయపుడి నాగేశ్వరరావు- ఉదయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆర్యవైశ్య నాయకుడు రాయపుడి వెంకటనారాయణ గురువారం పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ వాసవీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, యాతాకుల మధుబాబు ఉన్నారు.